క్లుప్తంగా

ఏపీటీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ

కేవీబీపురం: ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం 2023 నూతన క్యాలెండర్లు, డైరీలను బుధవారం కేవీబీపురంలో ఎమ్మెల్యే ఆదిమూలం, ఎంఈఓ లక్ష్మీపతి ఆవిష్కరించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మూర్తి రమేష్, మండలాధ్యక్షుడు వెట్టి గజేంద్రయ్య, జెడ్పీటీసీ మునెమ్మ, పార్టీ మండల కన్వీనర్ గవర్లకృష్ణయ్య, నందకుమార్, లాల్‌బాబు యాదవ్, ఏపీటీఫ్ మండల ఉపాధ్యక్షురాలు సుగంధి, విష్ణుప్రియ, టీచర్లు బాబు, చంద్ర శేఖర్, మావిళ్లయ్య, మధు, నటరాజ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్లు..



వరదయ్యపాళెం: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) 2023 నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను బుధవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓ సరస్వతి, వరదయ్యపాళెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్‌బాబు చేతుల మీదుగా క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. ఎస్టీయూ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి యువశ్రీ మురళి, జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ పూడి శ్రీనివాస యాదవ్, జిల్లా కార్యదర్శి వెంపళ్ల చిన్నయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంగయ్య, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆదిశేషయ్య, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ కార్యాలయం తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న రఘురామయ్య

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్) : మండల విద్యాశాఖ కార్యాలయాన్ని బుధవారం జిల్లా ఉపవిద్యాశాఖాధికారి రఘురామయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. నాడు-నేడు పనుల రికార్డులను పరిశీలించారు. పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే డ్రాపౌట్లపై దృష్టి సారించి, వారిని తిరిగి పాఠశాలలో చేర్పించాలన్నారు. ఇటీవల పంపిణీ చేసిన ట్యాబ్‌లలో 3 సక్రమంగా పనిచేయకపోవడంతో వాటిని వెంటనే మరమ్మతులు చేసి ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ భారతి, రికార్డు అసిస్టెంట్ పాల్గొన్నారు.

జగనన్న గృహ నిర్మాణాల పరిశీలన



గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న శ్రీనివాస ప్రసాద్

ఏర్పేడు: జగనన్న లే అవుట్లలో గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని పాగాలి రెవెన్యూలోని జగనన్న లేఅవుట్‌లో నిర్మాణంలో ఉన్న గృహాలను ఆయన పరిశీలించారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, ఇసుక, సిమెంట్, స్టీల్, విద్యుత్, తాగునీటి సదుపాయాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ఈసీ మునిశేఖర్, ఏపీఓ దేవరి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భూ పంపిణీ చేయాలి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పేదలందరికీ భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఎం నాయకులు స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్దన్ మాట్లాడుతూ, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఆరు లక్షల ఎకరాలు అన్యాక్రాంతమైందని, ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కాటూరు రెవెన్యూ పరిధిలోని 29 సర్వే నంబరులోని 9 ఎకరాల ప్రభుత్వభూమిని 15 ఏళ్లుగా పద్మావతిపురం దళితులు సాగు చేసుకుంటున్నారని, వారికి పట్టాలు ఇవ్వాలని పలుమార్లు రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదని విమర్శించారు. అనంతరం ఆర్ఐ వెంకటసుబ్బయ్యకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ధనంజయులు, రమణయ్య, బాలగురవయ్య, సుబ్బయ్య, తిరుపాలయ్య, పోలిశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ



ప్రతిభ చాటిన శ్రీచైతన్య విద్యార్థులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని ధర్మరాజస్వామి గుడి వద్ద ఉన్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు.117మంది పరీక్షల్లో పాల్గొనగా 79మంది రెండవ లెవల్‌కు అర్హత పొందారు. ఏజీఎం శ్రీనివాసులు వారిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ కేదారినాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవ్వాతాతల ఆనందమే లక్ష్యం





బీఎన్‌కండ్రిగ : సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం, సత్యవేదు : మెగా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- నాలుగు మండలాల్లో నూతన పింఛన్ల పంపిణీ
- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

బుచ్చినాయుడుకండ్రిగ/కేవీబీపురం/వరదయ్యపాళెం/సత్యవేదు : అవ్వాతాతల ఆనందమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని సత్యవేదు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. బుచ్చినాయుడుకండ్రిగ, కేవీబీపురం, వరదయ్యపాళెం, సత్యవేదు మండలాలకు కొత్తగా మంజూరైన పింఛన్లనుబుధవారం నియోజకవర్గ పరిశీలకుడు దయాసాగర్‌రెడ్డితో కలసి ఆయా మండల కేంద్రాల్లో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. లబ్ధిదారులతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. అర్హత ఆధారంగా పింఛన్లను తమ ప్రభుత్వం మంజూరు చేస్తోందని, ప్రతి నెలా రూ. 2500 అందుకుంటున్న వారు ఈ నెల నుంచి రూ. 2750 చొప్పున అందుకుంటారన్నారు. పింఛన్లు కూడా ఒకటో తేదీ తెల్లవారుజాము కల్లా ఇంటికే తెచ్చి వలంటీర్లు ఇస్తున్నారన్నారు. అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ పింఛన్లను అందజేస్తుంటే చూసి ఓర్వలేక ప్రతిపక్షనేత చంద్రబాబు, ఎల్లో మీడియా కుమ్మక్కై పింఛన్లు తొలగిస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి అవాస్తవాలను నమ్మరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ జగనన్నను మళ్లీ రానున్న ఎన్నికల్లో ఆశీర్వదిస్తే అందరి బతుకులు మారుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు అరణి విద్యానాథరెడ్డి, గవర్ల కృష్ణయ్య, నాయుడు దయాకర్‌రెడ్డి, సుశీల్ కుమార్ రెడ్డి, ఎంపీపీలు సుబ్బలక్ష్మి, వి.ప్రతిమ, వైస్ ఎంపీపీలు మునికృష్ణారెడ్డి, శ్యామలమ్మ, వెంకటరత్నం, డి.సరోజని, సింగిల్‌విండో చైర్మన్లు హరనాథరెడ్డి, హరిబాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు మునెమ్మ, వెంకటేశ్వర్లు, పి.విజయలక్ష్మి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, ఉగ్గుమూడి గురునాథం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏవీఎం బాలాజీ రెడ్డి, జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు బీరేంద్రవర్మ, మాస్టర్ స్కూల్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు మస్తాని, ఎంపీటీసీ సభ్యులు రవి, నాయకులు సుందర్‌రెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, గురవయ్య, నాయకులు నందకుమార్, లాల్‌బాబుయాదవ్, వెంకటరత్నం, సర్పంచ్ వెంకటమ్మ, ఉపసర్పంచ్ మునిరాజా, ఎంపీడీఓలు త్రివిక్రమ్‌రావు, రామచంద్ర, సుబ్రమణ్యం, బాలగణేశన్, తహసీల్దార్లు చంద్రశేఖర్‌నాయుడు, ద్వారకనాథ్‌రెడ్డి, సుబ్రమణ్యం, వరదయ్యపాళెం మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి, మాజీ సర్పంచులు చిన్నా, తిలక్‌బాబు, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అబ్దుల్, ఈఓపీఆర్డీ విజయకుమారి, ఎస్ఐ నాగార్జున రెడ్డి, ఏఈలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వలంటీర్లు పలువురు సర్పంచులు పాల్గొన్నారు.



వరదయ్యపాళెం : మాట్లాడుతున్న నియోజకవర్గ పరిశీలకుడు

సీసీ రోడ్డు ప్రారంభం

బుచ్చినాయుడుకండ్రిగలో గ్రామ సచివాలయ నిధులు రూ. 20 లక్షలతో వేసిన సీసీ రోడ్డును బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించారు. ప్రజాప్రతినిధులతోపాటు పీఆర్‌డీఈ మధుసూదనరావు, ఏఈ నాగరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి



భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న సీపీఓ అశోక్‌కుమార్

నారాయణవనం: మండలంలో వివిధ స్కీమ్‌ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ (సీపీఓ) అశోక్‌కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం నారాయణవనంలో భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం అధికారులతో ఆయన మాట్లాడారు. బిల్లుల ఫైనల్ అప్రూవల్ అయిన వారం రోజులకే నగదు బ్యాంకు ఖాతాలకు జమ అవుతుందని అన్నారు. పనులు చేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నగదు చెల్లించి రోజులు గడుస్తున్నా సిమెంట్ ఆలస్యంతో పనులను పూర్తి చేయలేకపోతున్నామని నివేదించారు. ఎం.బుక్‌లను రికార్డు చేసి, ఫైనల్ బిల్లుల కోసం పంపితే ఏపీఓ వివిధ కారణాలతో తిరస్కరిస్తున్నారని కాంట్రాక్టర్లు మొరపెట్టుకున్నారు. స్పందించిన సీపీఓ..ఎం.బుక్ రికార్డుతో పాటు ఫైనల్ బిల్లులను లోపాలు లేకుండా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏపీఓ కార్యాలయంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా డీఈ దామోదరనాయుడు, ఎంపీడీఓ గుణశేఖర్, ఏఈ హేమాద్రి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు 'ఉపాధి' కల్పించరూ!



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ సెల్వి

సత్యవేదు: పంచాయతీలోని ఉపాధి కూలీలకు జాబ్ కార్డులు ఇచ్చి వందరోజులు పని కల్పించాలని ఎంపీటీసీ కే.సెల్వి కోరారు. బుధవారం కొల్లడంలో సర్పంచ్ బి. చెంచయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామ పరిధిలో ఉపాధి పనులు, వీధి లైట్ల నిర్వహణ, తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకొంటామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ భాస్కరయ్య, పంచాయతీ సెక్రటరీ ప్రకాష్, వైఎస్సార్ సీపీ నాయకులు రమణయ్య, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేతాజీ అడుగుజాడల్లో నడుద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న సుందరరాజు

తిరుపతి : నేతాజీ సుభాష్ చంద్రబోస్ మార్గమే ఈ దేశానికి సాంస్కృతిక పునర్జీవనం, అంతరాలు లేని సమ సమాజానికి మార్గమని ఫార్వార్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీ సుందరరామరాజు అన్నారు. బుధవారం శ్రీకాళహస్తిలోని విజయం కాన్ఫరెన్స్ హాలులో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సుందరరామరాజుతో పాటు టి.రామచంద్రయ్య మాట్లాడారు. ఈ నెల 25 ,26న కాకినాడలో నిర్వహించే రాష్ట్ర మహాసభలలో కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొరైరాజ్, ఉపాధ్యక్షుడిగా రామయ్య, ప్రధాన కార్యదర్శిగా మోహన్‌రావు, కార్యదర్శిగా కన్నయ్యలతోపాటు 9 మంది కార్యవర్గ సభ్యులను, 18 మందితో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

లూయిస్ సేవలు చిరస్మరణీయం





మాట్లాడుతున్న శ్రీకాళహస్తి ఎంఈఓ భువనేశ్వరి, ఏర్పేడు : దివ్యాంగులకు బహుమతులు అందజేస్తున్న లావణ్యలక్ష్మి

తిరుపతి: అంధుల అక్షర ప్రదాత, ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయవాది, మేధావి అయిన లూయిస్ బ్రెయిలీ సేవలు చిరస్మరణీయమని శ్రీకాళహస్తి ఎంఈవో భువనేశ్వరి అన్నారు. లూయిస్ జన్మదిన సందర్భంగా బుధవారం శ్రీకాళహస్తి భవిత కేంద్రంలో విద్యార్థులకు బ్రెయిలీ సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీలు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: స్థానిక భవిత కేంద్రంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో బుధవారం లూయిస్ బ్రెయిలీ దినోత్సవం నిర్వహించారు. బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భవిత కేంద్రంలోని దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రగతి ట్రస్ట్ మండల కన్వీనర్ చంద్రశేఖర్, భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు లావణ్యలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, సీఆర్పీ మునీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల మార్ట్ ప్రారంభం



చిరుధాన్యాల మార్ట్‌నును ప్రారంభిస్తున్న పవిత్రారెడ్డి

తిరుపతి: శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మిలెట్‌మార్ట్‌ను బుధవారం బియ్యపు పవిత్రారెడ్డి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి 2023ను అంతర్జాతీయ మిలెట్ల(చిరుధాన్యాల) సంవత్సరంగా ప్రకటించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిరుధాన్యాలపై అవగాహన కల్పించడానికి మేళాలు, ఫుడ్ ఫెస్టివల్, రైతులకు శిక్షణ కార్యక్రమాలు, సెమినార్లు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మీరా, మహాలక్ష్మి, కౌసల్య, యమున, ఆర్టీసీ డీఎం రాజవర్ధన్‌రెడ్డి, మెప్మా పీడీ రాధమ్మ, గరికపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో అనసూయ భరద్వాజ్



రాహుకేతు పూజల్లో అనసూయ భరద్వాజ్

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం ప్రముఖ టీవీ యాంకర్, సినీ నటి అనసూయ భరద్వాజ్, అలాగే ప్రభుత్వ చీఫ్ విప్, గుంటూరు ఎమ్మెల్సీ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు కుటుంబసమేతంగా వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఈఓ. సాగర్ బాబు, పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు వారికి స్వాగతం పలికారు. తొలుత అనసూయ రూ.5వేలు ప్రత్యేక రాహుకేతు పూజలు చేయించుకున్నారు. అనంతరం స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతో న్యాయం

శ్రీకాళహస్తి: గీత కార్మికులకు బీమా పెంచడంపై గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ బీమా రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచడం ఆనందంగా ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ తమ బాగోగులు, సంక్షేమాన్ని పట్టించుకోలేదని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తమకు న్యాయం చేస్తోందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉదయగిరి మోహన్, జడపల్లి పాపయ్య, తిరకాల పురుషోత్తంగౌడ్, అత్తిరాల శ్రీరాములుగౌడ్, ప్రసాద్ గౌడ్, శంకరయ్యగౌడ్, బత్తి కృష్ణయ్య గౌడ హరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు దుస్తుల పంపిణీ



ఓజిలి: ఆర్మేనిపాడు ఉన్నత పాఠశాలలో పట్టణంలోని పంజాబ్‌హ్యాండ్‌లూమ్ సహకారంతో 70 మంది బాలికలకు కొత్త దుస్తులను బుధవారం పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు రవీంద్రరాజు, వైఎస్సార్‌సీపీ నేత కొండూరు వెంకటసుబ్బరాజు విద్యార్థులకు అందజేశారు. హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మల్లికార్జున, మోహన్‌దాసు పాల్గొన్నారు.



కొత్త పింఛన్లదారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

అభివృద్ధిపై దృష్టి

- పెన్షన్ల వారోత్సవాల ప్రారంభంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి
- నియోజకవర్గంలో 1,274 మందికి నూతన పింఛన్ల పంపిణీ



వృద్ధుల మధ్య కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ల కాలవ్యవధిలో శ్రీకాళహస్తి నియోజకవర్గంపై పూర్తిగా దృష్టి సారించి అభివృద్ధి చేశామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. పెన్షన్ల వారోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నియోజకవర్గవ్యాప్తంగా కొత్తగా పెన్షన్లు మంజూరైన 1,274 మందికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేసి మాట్లాడారు. గతంలో టీడీపీ పాలనలో పెన్షన్ పొందాలంటే ఎవరైనా పింఛనుదారుడు మరణిస్తే తప్ప కొత్త పెన్షన్ మంజూరు చేసేవారు కాదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం మూడేళ్ల కాలంలో చేసిన ఇక్కడ అభివృద్ధి గురించి బుక్‌లెట్ తయారు చేసి ప్రతి ఇంటికీ పంపిస్తానన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా నియోజకవర్గస్థాయిలో పార్టీలతో ప్రమేయం లేకుండా ఎవరు మృతి చెందినా తన దృష్టికి వచ్చిన వెంటనే అంత్యక్రియలకు రూ.10వేలు ఇస్తున్నామన్నారు. మైనార్టీలకు వివాహం జరిగితే వారికి 'నిఖా', మేనమామ సాంగ్యం కింద బీరువా, టీవీ, డబుల్ కాట్, పరుపు మొదలైన వస్తుసామగ్రి ఇస్తున్నామన్నా రు. నియోజకవర్గంలో సీసీరోడ్లు, రింగ్‌రోడ్లు ఏర్పాటు చేశామని, ఇప్పుడు రూ.20 కోట్లతో శ్రీకాళహస్తి నుంచి ముచ్చివోలు మీదుగా పల్లంపేట దళిత కాలనీ వరకు సుమారు 16 కిలోమీటర్లు డబుల్‌రోడ్డుగా మారుస్తున్నట్లు చెప్పారు. నాడు-నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు పంపించి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కేక్‌కట్ చేసి వృద్ధులు, వికలాంగులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం



సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

తొట్టంబేడు(శ్రీకాళహస్తి రూరల్) : ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి అర్హులందరికీ పథకాల ఫలాలను అందేలా చూడటమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చియ్యవరం సచివాలయం పరిధిలోని బీసీ కాలనీ, దళితవాడ గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని సంక్షేమ బుక్‌లెట్ల ద్వారా వివరించారు. నవరత్న పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, ఇవి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. అలాగే సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. దళితవాడలోని మాతమ్మ ఆలయంలో అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుబ్రమణ్యం, ఎంపీటీసీ వేమాలయ్య, ఎంపీడీఓ తరుణాక్షిరెడ్డి, డీటీ సుధీర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు రఘురామయ్య, సురేఖ, గంగాధర్‌రెడ్డి, నాయకులు అలంకరయ్య, పెంచలయ్య, ముని, కోటి, లోకా, శ్రీను, ముని, వెంకటేష్‌నాయుడు, చంద్రయ్య, కాశి పెంచలయ్య, దేవంద్ర, భక్తవత్సలం, చోడవరం భాస్కర్‌రెడ్డి, రాఘవులు, ఎస్ఐ రాఘవేంద్ర, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆధునికీకరణ పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు

తిరుపతి: శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధ చక్రేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఆధునికీకరణ పనులకు పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు శ్రీనివాసరెడ్డి, సూర్యప్రసాద్, పాలకమండలి సభ్యులు, వైఎస్ ఆర్ సీపీ నాయకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఆక్వా జోన్‌లో చేరండి



సమావేశంలో మాట్లాడుతున్న జేడీ

చిల్లకూరు: ఆక్వా సాగు చేసే రైతులు తమ గుంతలను ఆక్వా జోన్ కింద నమోదు చేసుకోవాలని తిరుపతి జిల్లా మత్స్యశాఖాధికారి చాంద్‌బాషా కోరారు. ఏరూరు గ్రామ సచివాలయం, తిప్పగుంటపాళెం గ్రామాల్లో ఆక్వా సాగుదారులతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆక్వా సాగుదారులు జోన్లో చేరాలని పిలుపునిచ్చారు. జోన్‌లో సభ్యులుగా చేరితే ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు అందుతాయని తెలిపారు. చిల్లకూరు పీఏసీఎస్ అధ్యక్షుడు చేవూరు నాగరాజు, ఏరూరు సర్పంచ్ కామాక్షి, పంచాయితీ కార్యదర్శి చైతన్య, మత్స్యశాఖ ఇన్‌స్పెక్టర్ రఘుబాబు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.59.10 లక్షలు



హుండీల ఆదాయం లెక్కింపును పరిశీలిస్తున్న ఆలయ చైర్మన్, ఈఓ

సూళ్లూరుపేట: పట్టణంలోని చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయ హుండీ ఆదాయం రూ.59.10 లక్షలు లభించిందని ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఈఓ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. గూడూరు దేవదాయ ఇన్‌స్పెక్టర్ ఎస్ శ్రీలత పర్యవేక్షణలో 3 నెలలా 23 రోజులకు బుధవారం హుండీలను లెక్కించారు. లెక్కింపులో రూ.59,10,449 నగదు, 109 గ్రాముల బంగారం, 216 గ్రాముల వెండి, విదేశీ కరెన్సీ వచ్చిందని తెలిపారు. రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, ఆలయ పాలకమండలి సభ్యులు నాయుడుకుప్పం నాగమణి, చంద్రశేఖర్‌రెడ్డి, ముంగర అమరావతి పాల్గొన్నారు.

తెప్పపై కామాక్షి కటాక్షం



తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వరస్వామి వారి ఆలయంలో చేపడుతున్న తెప్పోత్సవాల్లో నాలుగో రోజు బుధవారం సాయంత్రం శ్రీకామాక్షి అమ్మవారు తెప్పపై భక్తులను అనుగ్రహించారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 7.30 గంటల వరకు అమ్మవారి తెప్పోత్సవం వేడుకగా సాగింది. విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్పపై అమ్మవారు కొలువై పుష్కరిణిలో ఏడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేశారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆలపించిన భక్తి సంకీర్తనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఏఈవో పార్థసారథి,ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.